12
అగస్టు 2026
బుధవారం
AUGUST 2026
WEDNESDAY

# తపస్వి - క్రీడా / సినిమా

తెలుగు దినపత్రిక

( టీ మీడియా అనుబంధం )

**ఈ రోజు పంచాంగం**

శుభకృతు నామ సంవత్సరం
దక్షిణాయనం, వర్ష ఋతువు

తేది : అగస్టు 12, 2026
వారం : బుధవారం
తిథి : శుద్ధ పాడ్యమి 01:23 వరకు
నక్షత్రం : ఉత్తర ఫల్గుని 09:15 వరకు
యోగం : శుభ 06:42 వరకు
కరణం : బవ 13:45 వరకు
సూర్యోదయం : ఉదయం 05:52
సూర్యాస్తమయం : సాయంత్రం 06:37

# కర్రా బిల్లా.. క్రికెట్‌ను మించి కిక్కిచ్చే గేమ్!



మీకు గుర్తుందా.. చిన్నప్పుడు ఓ గేమ్‌కు ఇప్పటి క్రికెట్‌కు మించిన క్రేజ్ ఉండేది.. అదే కర్రా బిల్లా.. కొన్ని ప్రాంతాల్లో దీననే గిల్లి దండా అని కూడా పిలుస్తారు. ఈ గేమ్ రూల్స్ మీకు ఇంకా గుర్తున్నాయా? ఎప్పుడు మాత్రం చెప్పిపోత ఉంటే.. ఇక్కడ తెలుసుకుందాం.

### ఆట కావాల్సిన జట్టు సభ్యులు..

- ఈ ఆట ఆడాలంటే 2 టీమ్స్ ఉండాలి.. టీమ్ A, టీమ్ B.
- రెండు టీమ్‌లలో ప్లేయర్స్ సమానంగా ఉండాలి.
- టాస్ వేసి బ్యాటింగ్, ఫీల్డింగ్ నిర్ణయించాలి.

### అవుట్ రూల్స్

- ప్రత్యర్థి టీమ్ ఫీల్డర్ బిల్లాను గాల్లోనే క్యాచ్ పట్టుకుంటే బ్యాటర్ ఔట్ అయినట్లు అర్థం.
- బిల్లా కొట్టడంలో నిర్ణయించిన ప్రయత్నాలు విఫలమైనా, బిల్లా తిరిగి బేస్‌కి విసిరినప్పుడు అది నిర్ణయించిన నియమం ప్రకారం, బేస్‌ను తాకితే బ్యాటర్ అవుట్ అయినట్లు.

### స్కోరింగ్ విధానం

- బిల్లా పడిన చోటు నుంచి బేస్ వరకు దూరాన్ని పెద్ద కర్రతో కొలవాలి.
- ఒక పెద్ద కర్ర పొడవు = 1 పాయింట అనుకుంటే..
- 12 కర్రల దూరం ఉంటే 12 పాయింట్లు.
- ప్రతి రౌండ్‌లో వచ్చిన పాయింట్లను టీమ్ స్కోర్‌లో కలపాలి.

### ఆట ఎలా స్టార్ట్ అవుతుంది?

- నేలపై ఒక చిన్న గీత లేదా గుంతను బేస్‌గా ఉంచాలి.
- మీ దగ్గర ఉన్న చిన్న కర్రను బేస్ దగ్గర ఉంచాలి.
- పెద్ద కర్రతో బిల్లా ఒక సైడ్‌పై కొట్టి గాల్లోకి లేపాలి.
- అది గాల్లో ఉన్నప్పుడు పెద్ద కర్ర సహాయంతో దూరంగా కొట్టాలి.



### కొన్ని ప్రాంతాల్లో ఇలా..

రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ ఆటను ఆడుతున్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో మాత్రం రూల్స్ వేరుగా ఉంటాయి. కొన్ని ప్రాంతాల్లో బిల్లాను మూడు సార్లు కొట్టడం, ప్రత్యర్థి బిల్లాను తిరిగి గుంతలోకి విసరడం వంటి అదనపు రూల్స్ కూడా ఉంటాయి.

### జట్టు విజయం

- ఉదాహరణకు టీమ్ Aలోని ఆటగాళ్లు ఒక్కొక్కరుగా బ్యాటింగ్ చేస్తారు.
- నిర్ణయించిన రూల్స్ ప్రకారం అందరూ అవుట్ అయిన తర్వాత టీమ్ B బ్యాటింగ్ చేస్తుంది.
- రెండు టీమ్స్‌కు సమాన అవకాశాలు ఇచ్చిన తర్వాత మొత్తం స్కోర్ లెక్కించాలి.
- ఎక్కువ పాయింట్లు సాధించిన టీమ్ విజేత అవుతుంది.

# అత్యాచారం కేసులో ఐపీఎల్ స్టార్ అరెస్ట్..!




ఇండియన్ ప్రీమియర్ లీగ్ స్టార్ అభిషేక్ పోరెల్ అరెస్టయ్యాడు. అత్యాచారం కేసులో అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఓ వైద్య విద్యార్థిని ఇచ్చిన ఫిర్యాదు మేరకు అభిషేక్‌పై క్రిమినల్ కేసు పెట్టిన పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనను లైంగికంగా లోంచదీసుకున్నాడని సదరు విద్యార్థిని అతడిపై తీవ్రమైన ఆరోపణలు చేసింది.

# ఫీల్డింగ్‌లో విరాట్ కోహ్లీ ఎందుకు స్పెషల్?



భారత పురుషుల క్రికెట్ జట్టు మాజీ ఫీల్డింగ్ కోచ్ టి. దిలీప్ స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై ప్రశంసల వర్షం కురిపించారు. మైదానంలో ఫీల్డింగ్ చేసేటప్పుడు కోహ్లీ చూపే ఉత్సాహం, ఆటిట్యూడ్ చాలా స్పెషల్ అని కొనియాడారు. ప్రాక్టీస్ సెషన్లలో కూడా కోహ్లీ అంతే కష్టపడతారని, ఆయన చూపించే ఈ నిబద్ధత ఇతర ఆటగాళ్లను కూడా తమ పరిమితులను దాటి అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చేలా ప్రేరేపిస్తుందని వ్యాఖ్యానించారు.

# రవితేజ ఇరుముడి సినిమా



రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'ఇరుముడి' పై ప్రేక్షకుల్లో ఆసక్తి రోజు రోజుకు ఎక్కువవుతుంది. డిఫరెంట్ స్టోరీ, స్క్రీన్‌ప్లేతో వస్తున్న ఈ చిత్రం ఇప్పటికే రిలీజ్ అయిన గ్లింప్స్, సాంగ్స్ మంచి ఆదరణను సొంతం చేసుకున్నాయి. ఈ నేపథ్యంలోనే డైరెక్టర్ శివ నిర్వాణ మూవీ స్టోరీపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# అల్లరి నరేష్ ''రంభ ఊర్వశి మేనక'




టాలీవుడ్ కామెడీ కింగ్ అల్లరి నరేష్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'రంభ ఊర్వశి మేనక' చంద్రమోహన్ చింతడ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలున్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ టీజర్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో అల్లరి నరేష్ సరసన నలుగురు కథానాయకలు రాశిసింగ్, విషా ప్రియా, సురభి, ప్రిషా సింగ్ నటిస్తున్నారు. తన వంశ పారంపర్యంగా వచ్చిన కోరికల బుక్‌తో భూమి మీదకి రంభ, ఊర్వశి, మేనకలను పిలిచిన అనంతరం జరిగిన పరిణామాలు ఏంటి అనేదే ఈ సినిమా స్టోరీ.